తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# 'ఎస్ఐఆర్'పై సీఎం రేవంత్ ఫోకస్.. నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్!

ఓటరు జాబితాల నుంచి నిజమైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందన్న నివేదికల నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వచ్చే పది రోజుల పాటు నేతల పనితీరును పరిశీలిస్తామని, అలసత్వాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. గ్రామీణ స్థాయిలో అవగాహన పెంచడంలో సర్పంచ్‌లు కూడా చురుగ్గా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ అంశం చాలా సున్నితమైనదని, కొందరు నాయకులు దీన్ని తేలిగ్గా తీసుకుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లా వారీగా నివేదికలు తనకు అందాయని, పార్టీకి నష్టం కలిగే పరిస్థితులను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో మరిన్ని అవగాహన సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ బాధ్యతలను ఇన్‌చార్జి మంత్రులకు అప్పగించారు. ముఖ్యంగా పేదల ఓటు హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఓటు కోల్పోతే ఇతర ప్రభుత్వ పథకాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సంఘం గురువారం నుంచి ఇంటింటి ఓటరు ధ్రువీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. జూన్ 25 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించనున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలన్నీ తమ తమ కార్యాచరణను ముమ్మరం చేస్తున్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వం

మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వంఅని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు. వారి చేసిన అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు ఆనాడు ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదుఅని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్ల తో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాల లోనే కృంగిపోయిందిఅని కెసిఆర్ చేసిన అప్పులకు ఇప్పటివరకు 76 వేల కోట్ల రూపాయలు అప్పు చెల్లించాంమని తండ్రి కొడుకు అల్లుడు కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారు ప్రజలువారి ని నమ్మవద్దు అని వారుతెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చాం కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్న దేశంలో ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యభీమామహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించాం మని రైతు రుణమాఫీ రైతు భరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించాం మని మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించాం మని కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన సర్ ప్రోగ్రాం ప్రమాదకరమైందిని బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఓటు హక్కు ఎంతో విలువైనది వారు తెలిపారు. పోలింగ్ సిబ్బంది కి సమగ్రమైన సమాచారం అందించాలి అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో పెద్ద సంఖ్యలో జూన్30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగే రైతు ఆశీర్వాద సభకు తరలివచ్చి విజయవంతం చేయాలిఅని ఆయన తెలిపారు. ఈ కార్యకవంలో స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీ కృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు నాయకులు వీరంశెట్టి సీతారాములు శీలం చంద్రశేఖర్ రెడ్డి ఉంద్రు శ్యాంబాబు దాసరి డానియల్ ముళ్ళపాటి సీతారాములు పణీ తి శ్రీనివాసరావు తదితరులు దార్న రాజశేఖర్ తదితరులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రాయదుర్గం భూముల వివాదానికి ముగింపు..

గత కొన్ని రోజులుగా తెలంగాణ ప్రభుత్వం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మధ్య చర్చనీయాంశంగా మారిన రాయదుర్గం భూవివాదం పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇరు వర్గాల మధ్య జరిగిన వరుస చర్చల తర్వాత ఉద్రిక్తతలు తగ్గినట్లు సమాచారం. తాజాగా ఎస్‌బీఐ తీసుకున్న నిర్ణయాలతో ఈ వ్యవహారం త్వరలోనే ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎస్‌బీఐ సానుకూలంగా స్పందించింది. ఈ భూముల వ్యవహారానికి సంబంధించి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకోవడానికి బ్యాంక్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో వివాదాస్పద భూమికి బదులుగా ప్రభుత్వం సూచించిన 2.5 ఎకరాల ప్రత్యామ్నాయ స్థలాన్ని స్వీకరించేందుకు కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) అధికారులు, ఎస్‌బీఐ ప్రతినిధుల మధ్య మరోసారి సమావేశం జరగనుంది. ఈ భేటీలో మిగిలిన అంశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. చర్చలు సానుకూలంగా ముగిస్తే భూ వివాదానికి పూర్తిస్థాయిలో తెరపడే అవకాశం ఉంది. ఇక ఈ వివాదం కారణంగా ఎస్‌బీఐపై తెలంగాణ ప్రభుత్వం గతంలో కఠిన వైఖరి అవలంబించింది. ప్రభుత్వ శాఖలకు చెందిన పలు లావాదేవీల విషయంలో పరిమితులు విధిస్తూ అంతర్గతంగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ వ్యవహారం రాజకీయ, ఆర్థిక వర్గాల్లో కూడా చర్చకు దారితీసింది. అయితే ఇప్పుడు పరిస్థితి మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఎస్‌బీఐ వైఖరిలో మార్పు రావడంతో ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. బ్యాంక్‌తో కొనసాగుతున్న ప్రభుత్వ లావాదేవీలను తిరిగి సాధారణ స్థితికి తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ప్రభుత్వ గ్రాంట్ల నిర్వహణతో పాటు ఎస్‌బీఐకి ఉన్న లీడ్ బ్యాంక్ హోదాను కూడా కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. హైకోర్టులో తదుపరి విచారణ పూర్తయిన తర్వాత ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అప్పటివరకు ఇరు పక్షాలు చర్చల ప్రక్రియను కొనసాగించే అవకాశముంది.

# హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో రూ.1000 కోట్ల స్థలాన్ని కాపాడిన హైడ్రా

ఈ స్థలంలో నిర్మించిన తాత్కాలిక షెడ్లు, గదిని కూల్చివేసి, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే దారిలో ఉన్న సర్వే నంబర్ 42లోని ఈ విలువైన భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. చుట్టూ రేకులతో ఫెన్సింగ్ వేస్తుండగా రెవెన్యూ శాఖ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, అక్రమ నిర్మాణాలను తొలగించి, ఇది ప్రభుత్వ భూమి అని సూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేసింది. మరోవైపు, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీదిపల్లి గ్రామంలోని చెరువు కబ్జాను కూడా హైడ్రా అడ్డుకుంది. పట్టా భూమిలో ఆర్ఎంసీ యూనిట్ ఏర్పాటు చేసిన ఓ వ్యక్తి, వ్యర్థాలను చెరువులోకి డంప్ చేస్తూ సుమారు ఐదెకరాల చెరువు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించాడు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుతో హైడ్రా అధికారులు దర్యాప్తు చేసి, చెరువు శిఖం (ఎఫ్‌టీఎల్) పరిధిలో కార్మికుల కోసం నిర్మించిన షెడ్లను తొలగించారు. చెరువులోకి వేసిన మట్టిని వెంటనే తొలగించాలని కబ్జాదారుడిని హైడ్రా ఆదేశించింది. కాగా, గత రెండేళ్లలో హైడ్రా ఏజెన్సీ రూ.1.10 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ చెరువులు, నాలాలు, పార్కులు, భూములను కబ్జాల నుంచి కాపాడినట్లు ఈ నెల ప్రారంభంలో వెల్లడించింది. వచ్చే ఏడాది నాటికి రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తుల పరిరక్షణను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

# జులై 2న జరిగే భూ పోరాటాన్ని విజయవంతం చేయండి

అంతకుముందు రాజ్ భవన్ ఎదురుగా గల రైల్వే గేట్ నుంచి జెండా గద్దె వరకు పాదయాత్ర నిర్వహించి బస్తీలోని ప్రజలతో ముచ్చటించారు. జెండా ఆవిష్కరించిన తర్వాత కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా దానిని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యిందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ప్రతి ఉద్యమకారుడికి ఇంటి స్థలం సాధనే ధ్యేయంగా తాము భూపోరాటానికి పిలువునిచ్చామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు, ఉద్యమకారులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు భూపోరాటంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**తెలంగాణ స్థానికతపై మళ్లీ కుట్రలు**

తెలంగాణ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాలన్న రాష్ట్ర స్థానికత అంశంపై మళ్లీ కుట్రలు మొదలయ్యాయని కవిత అన్నారు. తెలంగాణలో ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఇక్కడ చదివిన వారినే రాష్ట్ర స్థానికులుగా గుర్తించాల్సి ఉందన్నారు. దానికి విరుద్ధంగా ప్రొఫెషనల్ కోర్సులు ఇక్కడ చదివిన వారిని కూడా స్థానికులుగా పరిగణించాలన్న హైకోర్టు తీర్పు తెలంగాణ బిడ్డలను కలచి వేసిందన్నారు. హైకోర్టు తీర్పుపై లీగల్ ఫైట్ చేయబోతున్నామని చెప్పారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న రోజుల్లో హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా పేర్కొంటూ కోర్టు తీర్పు వెలువరిస్తే యావత్ రాష్ట్రం భగ్గుమందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన సమయంలోనూ హైదరాబాద్ ను కామన్ క్యాపిటల్ చేయాలనే డిమాండ్ ను తెరపైకి తీసుకువచ్చినప్పుడు కూడా బరిగీసి కొట్లాడి ఆ ప్రయత్నాలను విరమింపజేశామని చెప్పారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో స్థానికత అంశంపై కొట్లాడాల్సిన సమయం వచ్చిందన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత మనం ఒకటి నుంచి 7 వ తరగతి వరకు ఇక్కడ చదివిన వాళ్లకే స్థానికత వర్తిస్తుందని పెట్టుకున్నామని చెప్పారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఎక్కడ చదివినా సరే తెలంగాణలో ప్రొఫెషనల్ కోర్సులలో చేరవచ్చని, ఆ డిగ్రీలతో రాష్ట్రంలో ఉద్యోగాలు దక్కించుకోవచ్చని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. దీనిపై లీగల్ గా తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రక్షణ సేన అంటేనే తెలంగాణను రక్షించేందుకు పుట్టిన పార్టీ అని అన్నారు. స్థానికత, తెలంగాణ ప్రజల హక్కుల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

**జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ సత్తా చాటుతాం**

ఖైరతాబాద్ లోని ఎంఎస్ మక్తాలో మొట్ట మొదటి సారిగా పార్టీ జెండా ఎగురవేస్తున్నామని కవిత చెప్పారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతామన్నారు. ఆ తర్వాత ఖైరతాబాద్ అసెంబ్లీ సీటును గెలుచుకుంటామన్నారు. అత్యంత పేదల పక్షాన తమ పార్టీ పోరాడుతుందన్నారు. తెలంగాణ వచ్చిన 12 ఏళ్ల తర్వాత కూడా ఎంఎస్ మక్తా వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, డ్రెయినేజీలు ఇతర అనేక సమస్యలతో ఇక్కడి ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. టీఆర్ఎస్ ద్వారానే ఈ ప్రాంత ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. సాంప్రదాయ పార్టీల మాదిరిగా కాకుండా ప్రజల్లో ఉండి వారికోసం పనిచేయాలని టీఆర్ఎస్ నాయకులకు కవిత సూచించారు.

**ప్రపంచమే మహిళలకు వ్యతిరేకంగా ఉంది**

ఎంతో టాలెంట్, కష్టపడి పనిచేసే గుణం ఉన్న సరే మహిళలకు సరైన అవకాశాలు రావటం లేదని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ కన్వెన్షన్ సెంటర్ లో వెటా ఇండియా బుధవారం ఏర్పాటు చేసిన మహిళ సాధికారిత సదస్సులో పాల్గొని కవిత మాట్లాడారు. ఈ ప్రపంచమే మహిళకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఎంతో ప్రతిభ ఉన్న సరే ఎక్కడో ఒక చోట వారికి అడ్డుకట్ట పడుతోందని విచారం వ్యక్తం చేశారు. కొంచెం భిన్నంగా ఉండే మహిళలను ఇప్పటికీ అణిచివేస్తూనే ఉన్నారని చెప్పారు. ఇప్పటికీ కూడా తెలంగాణలో 15-19 ఏళ్ల వయసులోనే తల్లి అయిన మహిళల సంఖ్య 7.2 శాతంగా ఉందన్నారు. హైదరాబాద్ లాంటి ప్రాంతంలో కూడా టీనేజ్ మదర్స్ సంఖ్య 2.7 శాతమన్నారు. ఆడపిల్లకు పెళ్లి చేసే పంపిస్తే బాధ్యత తీరుతుందని తల్లితండ్రులు అనుకోవటం కారణంగానే ఈ పరిస్థితి ఉందన్నారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే ప్రభుత్వం, ఫ్యామిలీ, సోసైటీ హెల్ప్ చేయాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వం మహిళలకు అనుకూలంగా ఒక జీవో తెచ్చిన సరే అది అమలు కావాలంటే ఫ్యామిలీ సపోర్ట్ అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక కానిస్టేబుల్ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తెచ్చుకుంటే ఇప్పటికీ 33 శాతం భర్తీ కావటం లేదన్నారు. ఈ విషయంలో కుటుంబం సహకారం అవసరమని చెప్పారు. తాను ఏ విషయాన్ని మాట్లాడిన సరే మాట్లాడిన అంశాన్ని వదిలేసి జెండర్ బేస్డ్ గా ట్రోల్ చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి వాటికి బెదరకుండా సోషల్ మీడియా లో ఫాలోవర్స్, లైక్స్ ను పట్టించుకోకుండా ఆత్మవిశ్వాసంతో మిమ్మల్ని మీరు నమ్ముకోవాలని మహిళలకు సూచించారు. లక్ష్య సాధన విషయంలో ఒక్కసారి నిర్ణయం తీసుకుంటే మీ మాట మీరే వినవద్దని చెప్పారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తొలి విడతలో రూ.22,500 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లు కేటాయించినట్లు తెలిపారు. రెండవ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, నియోజకవర్గానికి 2 వేల ఇండ్ల చొప్పున మంజూరు చేసినట్లు చెప్పారు. కులం, మతం, వర్గం, రాజకీయ అనుబంధం చూడకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తున్నామని చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం దశలవారీగా బిల్లులు చెల్లిస్తూ నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత గృహ భద్రత కల్పిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

## బోనకల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు

ముష్టికుంట నుండి నాగులవంచ-చొప్పకట్లపాలెం పీఆర్ రోడ్ వరకు రూ. 475 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు, ముష్టికుంట నుండి గార్లపాడు వరకు రూ. 550 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు, బోనకల్ ఆర్ అండ్ బి రోడ్ నుండి చిరునోముల వరకు రూ. 330 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, మధిర ప్రాంతంలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ, పట్టణాల అభివృద్ధి ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు సులభ రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. బుధవారం చేపట్టిన గ్రామీణ రహదారి పనులకు సుమారు రూ. 17 కోట్ల 48 లక్షలు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఈ యాకూబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, డిపిఓ రాంబాబు, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ ఆర్టీసీ బస్‌స్టాండ్ విస్తరణ పనులకు మంత్రి కోమటిరెడ్డి శంకుస్థాపన

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ విస్తరణ,ఆధునీకరణ పనులకు రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించాలనే లక్ష్యంతో రెండు కొత్త సిటీ బస్సులను మంత్రి ప్రారంభించారు.బస్‌స్టాండ్ ఆధునీకరణతో ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాపాలన-ప్రగతి నివేదిక జిల్లా ప్రత్యేక అధికారి గౌరవ్ ఉప్పల్,మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రి చైతన్య,జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్ అబ్బగోని కవిత రమేష్ గౌడ్,ఆర్టీసీ అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో కీలక ఘట్టం..

సయ్యద్‌పల్లి పరిసర ప్రాంతాల్లో భూములను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి భూసేకరణ, సర్వే ప్రక్రియ, ముంపు ప్రాంతాల గుర్తింపు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులు సమీక్ష నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం దాదాపు 2,919 ఎకరాల భూమి అవసరమవుతుందని అధికారులు తెల్పారు. ఈ మేరకు భూసేకరణ పనులను వేగవంతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ముమ్మరంగా కసరత్తు చేయనున్నారు. 2.80 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించనున్న లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలక భాగంగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే దక్షిణ తెలంగాణలోని దాదాపు 4.97 లక్షల హెక్టార్ల భూములకు సాగునీరు అందనుంది. సాగునీటితో పాటు ఈ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం లభించనుంది. రిజర్వాయర్ నిర్మాణంతో పరిగి, వికారాబాద్, తాండూరు రైతుల పొలాలు సస్యశ్యామలం అవుతాయని ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్ లోని ఒక ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరు

గచ్చిబౌలిలోని క్యూ-సిటీ కూడలి నుంచి ఐఆర్‌డీఏ కూడలి వరకు ఉన్న కీలక రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేస్తూ సీఎంసీ తీర్మానం చేసింది. దీనికి సంబంధించిన అఫీషియల్ ప్రపోజల్‌ను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని నిర్ణయించింది. అమెరికా కాన్సులేట్ పక్కనే ఈ రోడ్డు ఉండటం, అంతర్జాతీయంగా హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచే వ్యూహంలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లీగల్ డెసిషన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. సీఎంసీ పరిధి నుంచి హైడ్రాకు రూ.20.60 కోట్ల నిధులు ఇవ్వాలనే ప్రతిపాదనపై ఈ మీటింగ్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మిగిలిన 3 కార్పొరేషన్లలో కూడా ఈ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ అంశం ఇంకా పెండింగులోనే ఉన్నందున, దీనిపై ఒక ఫైనల్ సొల్యూషన్ కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాయాలని జయేశ్ రంజన్ నిర్ణయించారు.

# రాఘవేంద్ర, రాజరాజేశ్వరి కాలనీల్లో చట్టాల ఖూనీ..!అక్రమ నిర్మాణాల సామ్రాజ్యం..!

-మాజీ కార్పొరేటర్ పేరు చెప్పి అధికార వ్యవస్థకే సవాల్..?
-రాజకీయ అండతో రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణాల గ్యాంగ్..?
-జీహెచ్ఎంసీ అధికారులకు బెదిరింపులు అక్రమ భవనాలకు విద్యుత్ శాఖ అండదండలపై అనుమానాలు
-కొండాపూర్‌లో అక్రమ నిర్మాణాల పట్ల..?అధికారుల మౌనంపై ప్రజల్లో ఆగ్రహం

రంగారెడ్డి జిల్లా, జూన్ 24,(తెలంగాణ పత్రిక) ప్రత్యేక ప్రతినిధి:

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్, జీహెచ్ఎంసీ సర్కిల్ 49 పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరి కాలనీలు అక్రమ నిర్మాణాల కేంద్రాలుగా మారిపోయాయనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. భవన నిర్మాణ నిబంధనలను బేఖాతరు చేస్తూ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు చూస్తూ ఊరుకుంటున్నాయనే విమర్శలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, కొందరు నిర్మాణదారులు అక్రమ నిర్మాణాలను లాభదాయక వ్యాపారంగా మార్చుకుని కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మాజీ కార్పొరేటర్ అమీద్ పటేల్ పేరును అడ్డుపెట్టుకుని కొందరు వ్యక్తులు చట్టాలను ధిక్కరిస్తూ వ్యవహరిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. అనుమతులు లేకుండా భవనాలు నిర్మించడం, అనుమతించిన అంతస్తుల కంటే అదనపు అంతస్తులు నిర్మించడం, సెట్బ్యాక్‌లు లేకుండా కట్టడాలు చేపట్టడం వంటి ఉల్లంఘనలు బహిరంగంగానే జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. మరింత ఆందోళనకర విషయం ఏమిటంటే, అక్రమ నిర్మాణాలను తనిఖీ చేసేందుకు వెళ్లే జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను సైతం కొందరు వ్యక్తులు బెదిరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మా వెనుక పెద్ద నాయకులు ఉన్నారు. మాజీ కార్పొరేటర్ అమీద్ పటేల్ మా మనిషి... అధికారులు ఇక్కడికి ఎలా వస్తారు? అంటూ అధికారుల విధులకు ఆటంకం కలిగించేలా ఒత్తిళ్లు తెస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.





-రాజకీయ అండతో అక్రమ అంతస్తుల నిర్మాణాలా..?

కాలనీల్లో అనుమతించిన పరిమితిని మించి అంతస్తులు నిర్మిస్తున్నా, పార్కింగ్ స్థలాలను ఆక్రమిస్తున్నా, రహదారులను కుదిస్తూ భవనాలు కడుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. రాజకీయ అండదండలతో కొందరు నిర్మాణదారులు వ్యవస్థను ప్రభావితం చేస్తున్నారనే చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది.

-అక్రమ భవనాలకు విద్యుత్ కనెక్షన్లు ఎలా..?

అక్రమ నిర్మాణాలకు విద్యుత్ శాఖ సహకరిస్తోందా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. పూర్తి స్థాయి నిర్మాణ అనుమతులు లేని భవనాలకు, అదనంగా నిర్మించిన అంతస్తులకు విద్యుత్ మీటర్లు ఎలా మంజూరు అవుతున్నాయనే సందేహాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.ఒకే భవనానికి అవసరానికి మించి విద్యుత్ మీటర్లు, అధిక లోడ్ కనెక్షన్లు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి అంశాలపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను నియంత్రించాల్సిన శాఖలే పరోక్షంగా సహకరిస్తున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

-ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?

అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలు భవిష్యత్తులో పెను ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. పార్కింగ్ సదుపాయాలు లేకపోవడం, ఇరుకైన రహదారులు, అగ్నిమాపక వాహనాలు చేరుకోలేని పరిస్థితులు, డ్రైనేజీ వ్యవస్థపై అదనపు భారం పడటం వంటి సమస్యలు ఇప్పటికే కనిపిస్తున్నాయని చెబుతున్నారు.ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధ్యత ఎవరు వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన కట్టడాలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలిరాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరి కాలనీల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ విభాగం, విజిలెన్స్ అధికారులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా మంజూరైన విద్యుత్ కనెక్షన్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

-చట్టం అందరికీ సమానమే అయితే

కొండాపూర్‌లో అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్న వారిపై అధికారులు ఎప్పుడు చర్యలు తీసుకుంటారు? అనే ప్రశ్నకు సమాధానం కోసం స్థానికులు ఎదురుచూస్తున్నారు..

# చందానగర్‌లో ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక అవగాహన సదస్సు

-ప్రతి ఓటరుకు చేరేలా అవగాహన కల్పించాలి
యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, జూన్ 24,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై విస్తృత స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అవగాహన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, డివిజన్ నాయకులు, బూత్ స్థాయి అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ, దాని అవసరం, ఓటరు జాబితా సవరణల విధానం, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల మార్పులు, చిరునామా మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై సవివరంగా చర్చించారు.ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరే వెన్నెముక అని అన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా, తప్పుల్లేకుండా రూపొందించవచ్చని తెలిపారు. ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల అనేక మంది అర్హులు ఓటరు జాబితాలో చేరలేకపోతున్నారని, అలాంటి వారికి సహాయం చేయడం కార్యకర్తల బాధ్యత అని పేర్కొన్నారు.బూత్ స్థాయి కార్యకర్తలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు జాబితాను పరిశీలించాలని, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయించాలని, ఓటరు జాబితాలో ఉన్న లోపాలను గుర్తించి వెంటనే సరిచేయించాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహకారం అందించాలని కోరారు.సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి బూత్‌లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగాపరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా చందానగర్ డివిజన్‌లో ఎస్ఐఆర్‌పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి ఓటరికి ఈ ప్రక్రియను చేరవేయడానికి కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. సమావేశం విజయవంతంగా ముగియగా, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజల మధ్య మరింత చురుకుగా పనిచేసి ఓటరు జాబితాల ప్రక్షాళనలో భాగస్వాములు కావాలని సంకల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ ప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, యువజన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..







# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- సిఐ సంతోష్
- రంగవల్లుల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు

ఆత్మకూరు, జూన్ 24: (తెలంగాణ పత్రిక):

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన, సుసంస్కృతమైన జీవితాన్ని గడపాలని ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్ సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా బుధవారం ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసు సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా "డ్రగ్స్‌కు నో చెప్పండి" అనే అంశంపై రంగవల్లుల పోటీలు నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండవ బహుమతులను సీఐ అందజేశారు. అదేవిధంగా గత రోజు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కూడా మొదటి, రెండవ బహుమతులను ప్రదానం చేశారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడతాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్‌కు బానిసైతే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కవిత, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.





# దమ్మపేటలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం
## వందలాది మందికి ఆరోగ్య సేవలు



దమ్మపేట, జూన్ 24 (తెలంగాణ పత్రిక):

సత్తుపల్లికి చెందిన న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో దమ్మపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరానికి వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట, మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు ధార మల్లికార్జున రావు, పసుమర్తి రామభద్రం, బచ్చు రవిచంద్ర, పోలిశెట్టి శివకుమార్, మహంకాళి జగదీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిబిరంలో ప్రముఖ ఈఎన్‌టీ నిపుణుడు డా. ముదిశెట్టి ఉమేష్, జనరల్ మెడిసిన్ వైద్యురాలు డా. లహరి భీమిరెడ్డి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బందితో పాటు దమ్మపేట ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా డా. సురేష్ రామాల మాట్లాడుతూ, సత్తుపల్లిలో అత్యాధునిక సౌకర్యాలతో న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని విభాగాల్లో నిపుణులైన వైద్యులతో 24 గంటల వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొంటూ, సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు తదితర ప్రాంతాల ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# కోటగిరి రైతు వేదికలో విత్తన మేళా

-మండల వ్యవసాయ అధికారి రాజు



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 24.

కోటగిరి మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి రాజు ఆధ్వర్యంలో విత్తన మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరువుల డీలర్లు స్టాళ్లను ఏర్పాటు చేసి అవసరమైన విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ప్రదర్శించారు.ఈ మేళాలో 7 రకాల వరి విత్తనాలు, ఈజ్ -255 కంది విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ అందుబాటులో పెట్టారు.రైతులకు విత్తనాల ఎంపిక, నూతన సాంకేతిక పద్ధతులు, నానో ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని మేళాను సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్న పరిస్థితుల్లో తక్కువ నీటి లభ్యతతో కంది పంటను సాగు చేయడం అనుకూలమని తెలిపారు. నీటి పొదుపు పద్ధతులతో కంది సాగు చేపట్టి మంచి దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. ఆసక్తి గల రైతులు సమీపంలోని రైతు వేదికలను సందర్శించి కంది విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని కోరారు. నాణ్యమైన విత్తనాల వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు అస్మా గౌస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు

-రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్



ముధోల్:24జూన్(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామా భివృద్ధికి పాటు పడతానని అష్ట సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలో ని అష్ట గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద మంజూరైన రూ.35 లక్షల నిధులతో సర్పంచ్ సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టా రు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ.. గ్రామంలో మౌలిక వసతు ల కల్పనకు కృషి చేస్తానని తెలిపా రు. ప్రతి కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనే జీల నిర్మాణం చేపట్టడం జరుగు తుందన్నారు. గ్రామాభివృద్ధి నిధుల మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లే నారాయణ రావు పటేల్ , ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎంపీవో శివకుమార్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, వార్డు సభ్యులు బొంగు సంతోష్, గడ్డం వినోద్, చిన్నన్న, మాజీ సర్పంచ్ పోశెట్టి, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, యువ నాయకులు లోలం మురళి, కె. అనిల్, కిలాజీ మోహన్, దేవరెడ్డి, కిలాజీ రాజు, చిక్కాల పోశెట్టి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు స్టడీ మెటీరియల్ అందించిన యువచైతన్య దీపం ఫౌండేషన్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శేఖర్ సేనాపతి వేములవాడ పట్టణంలోని 4వ మహాలక్ష్మి వీధి కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడి చిన్నారులకు చదువుకు సంబంధించిన 1, 2, 3 షార్ట్స్, ఆట వస్తువులు, ఏబీసీ బోర్డులు తదితర స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.అనంతరం శేఖర్ సేనాపతి మాట్లాడుతూ... కొన్ని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు, పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్ కొరతగా ఉందని తెలిపారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో ఆలస్యం కావచ్చని, అందువల్ల సమాజంలోని వ్యాపారవేత్తలు, ఎన్ఆర్ఐలు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు.చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొని శేఖర్ సేనాపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో 3వ పోలీస్ డ్యూటీ మీట్--2026 ప్రారంభం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 3వ పోలీస్ డ్యూటీ మీట్--2026 ఘనంగా ప్రారంభమైంది.జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ చంద్రయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు అధికారుల వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరచేందుకు, ఆధునిక దర్యాప్తు విధానాలు, ఫోరెన్సిక్ సాంకేతికతలపై అవగాహన పెంచేందుకు పోలీస్ డ్యూటీ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ డ్యూటీ మీట్‌లో కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్‌ప్రింట్స్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి జోనల్, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రణయ్ - సౌమ్య వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ గారి కుమారుడు ప్రణయ్ - సౌమ్య వివాహ మహోత్సవానికి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులు ప్రణయ్, సౌమ్యలను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ





-పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-అర్హతలు ఉన్న వారికే 120 జతల జీవాల పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మల్రిపల్లి లో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి.కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు. నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్ బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో స్టార్ హాస్పిటల్ ప్రారంభం





-ప్రతి బుధవారం ఉచితంగా ఓపి సేవలు

-డాక్టర్ బాల గంగాధర్ రెడ్డి

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 24.

కోటగిరి మండల కేంద్రంలో అంగడి బజార్ దగ్గర కోటగిరి నుండి బోధన్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన స్టార్ హాస్పిటల్ డాక్టర్ బాల గంగాధర్ రెడ్డి కోటగిరి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమం సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.... కోటగిరి మండలంలోని చుట్టుపక్క గ్రామాల ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంతో స్టార్ హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ హాస్పిటల్ నందు షుగర్ బీపీ థైరాయిడ్ వ్యాధులకు మూత్ర పరీక్షలు చేయబడును అన్నారు. గుండె పోటు వచ్చిన వ్యక్తులకు సరైన సమయంలో నాలుగు గంటల నుండి ఆరు గంటల లోపు వైద్యం చేసి మందులను అందించి మెరుగైన వైద్యం కొరకు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించుటకు సూచనలు సలహాలను ఇస్తామన్నారు. గ్రామాలలో ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచితంగా క్యాంప్ లను నిర్వహించి వైద్య సేవలను అందిస్తామన్నారు. స్టార్ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవలని మండల కేంద్రంలోని ప్రజలకు చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ ఉపాధ్యక్షులు కోర్ర రవి నాయక్ ఏక్లాస్ పూర్ సర్పంచ్ ఈరువంతరావు మండల నాయకులు వెల్లంకి రంగదాస్ చౌదరి జగన్నాథ్ రావు పటేల్ పుల్లెల మోహన్ రావు గుత్త రంగారావు స్టార్ ఆస్పత్రి సిబ్బంది పద్మ సాయిలు సురేష్ తదితరులు పాల్గొన్నారు .

# మీజిల్స్, రూబెల్లా అనుమానిత కేసులను వెంటనే నివేదించాలి





-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జి.ఎంజేలా అల్ఫ్రెడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

మీజిల్స్, రూబెల్లా, పోలియో వంటి టీకాలతో నివారించగల వ్యాధుల నియంత్రణలో భాగంగా పిల్లల్లో జ్వరం, దద్దుర్లు కనిపించినా, లేదా శరీరంలోని ఏ భాగమైనా పాక్షికంగా బలహీన పడినట్లు గుర్తించినా వెంటనే సంబంధిత వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి తెలియజేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జి.ఎంజేలా అల్ఫ్రెడ్ సూచించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో టీకాలతో నియంత్రించగల వ్యాధుల నిఘా కార్యక్రమంపై ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పిల్లల వైద్య నిపుణులు, చర్మ వ్యాధి నిపుణులు, ఫిజిషియన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ పిల్లలకు సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు అందిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మీజిల్స్, రూబెల్లా అనుమానిత లక్షణాలతో కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. జ్వరం, దద్దుర్లు ఉన్న పిల్లల సమాచారం అందిన వెంటనే నమూనాలు సేకరించి పరీక్షలకు పంపిస్తామని, పాజిటివ్‌గా నిర్ధారణ అయితే సంబంధిత ప్రాంతాల్లో తక్షణ నియంత్రణ చర్యలు చేపడతామని పేర్కొన్నారు.15 సంవత్సరాల లోపు పిల్లల్లో శరీరంలోని ఏ భాగమైనా బలహీనపడినట్లు గుర్తించినా వెంటనే సమాచారం అందించాలని సూచించారు. అలాంటి కేసుల నుంచి కూడా నమూనాలు సేకరించి పరీక్షలకు పంపిస్తామని తెలిపారు.పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిన అనంతరం ఏవైనా చిన్నపాటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వాటిని కూడా వైద్య అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రైవేట్ వైద్యులు భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఐఓ డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

-బీఎల్ఏలకు రాజకీయ పార్టీలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 549 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 55 మంది బీఎల్ఓ సూపర్‌వైజర్లు, 549 మంది బీఎల్ఓలు విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.జిల్లాలో మొత్తం 4,75,694 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 2,28,579 మంది పురుషులు, 2,47,072 మంది మహిళలు, 43 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 4,04,414 మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందని, ఇంకా 71,280 మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరును బీఎల్ఓలు ఈ నెల 25 నుంచి జూన్ 30 వరకు ఇంటింటికీ సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. ఓటర్లు పూర్తి వివరాలతో ఫారాలను సమర్పించాలని, అలాగే ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను జూలై 31లోగా అందించి రసీదు తీసుకోవాలని సూచించారు. ఫారాలు నింపడంలో బీఎల్ఓలుప్రజలకు సహాయం చేయాలని ఆదేశించారు.



ఎన్యూమరేషన్ ఫారాలతో పాటు గుర్తింపు కార్డుల జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, గుర్తింపు కార్డు వివరాలు మాత్రమే అందించాలని సూచించారు.జూలై 31న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని, ప్రతి ఓటరు తమ పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని తెలిపారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30లోగా సమర్పించాలని సూచించారు. సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు.అక్టోబర్ 1, 2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్ఓలు మూడు సార్లు సందర్శిస్తారని తెలిపారు. ఓటర్లు “voter.eci.gov.in” (https://reference-url-citation.invalid/0) ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని పొందవచ్చని చెప్పారు. డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేకపోతే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి వారికి గుర్తింపు కార్డులు అందించాలని సూచించారు. ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారు.దేశంలో ప్రతి అర్హుడైన ఓటరుకు ఒకే చోట ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని, ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు కలిగి ఉండటం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్ఓలకు బీఎల్ఏలు సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా ఓటర్లు అందరూ తమ వద్దకు వచ్చే బీఎల్ఓలకు సహకరించి వివరాలు, ఫారాలు అందించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే.ఎస్.బి. కుమారి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో సమూల మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి కృషి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-వేములవాడలో ఆల్ఫోర్స్ నూతన పాఠశాల ప్రారంభం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఉపాధ్యాయ నియామక ప్రక్రియను చేపట్టి ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసే చర్యలు తీసుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థులకు



మెరుగైన బోధన అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, విద్యార్థుల ఆహారం, వ్యక్తిగత అవసరాలకు సంబంధించిన డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వేములవాడ నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళు న్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఏటీసీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, హైదరాబాద్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆధునిక, పోటీ ప్రపంచానికి అనుగుణమైన విద్య అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వేములవాడ పట్టణంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రైవేట్ విద్యాసంస్థలు కేవలం లాభాపేక్షతో కాకుండా సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆధునిక జ్ఞానంతో కూడిన విద్య అందించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి లక్ష్య సాధనకు మార్గనిర్దేశనం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ మధు, కౌన్సిలర్లు, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శేరీల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫాంల పంపిణీ





-అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహణ

- సమానత్వ భావన పెంపొందించడమే లక్ష్యమని ప్రజాప్రతినిధుల వ్యాఖ్య

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 24 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల పరిధిలోని శేరీల గ్రామంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు దేవలత, లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లావణ్య, ఉపసర్పంచ్ ఐత్తుల నవీన్ చిన్నారులకు యూని ఫాంలను అందజేశారు. అనంతరం అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. చిన్నారులకు ఏకరూప దుస్తులు అందించడం ద్వారా సమానత్వ భావన పెంపొందుతుందని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ ఐత్తుల నవీన్ మాట్లాడుతూ, చిన్నారులు ధనిక--పేద అనే తేడా లేకుండా ఒకే విధమైన దుస్తులతో అంగన్‌వాడీకి రావడం వల్ల చిన్ననాటి నుంచే సమానత్వ భావన అలవడుతుందన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పోషకాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల బీమా చెక్



చేగుంట 24 (తెలంగాణ పత్రిక)

చేగుంట మండలంలో బాధిత కుటుంబానికి ఎస్బిఐ చేగుంట బ్రాంచ్ మేనేజర్ బి. నరసింహులు ఇన్సూరెన్స్ చెక్కు అందజేశారు. చేగుంట మండల్ చిటోజిపల్లి గ్రామానికి చెందిన తలారి గోవర్ధన్ అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. ఆయన ఎస్బిఐ బ్యాంకులో రూ. 1,000 చెల్లించి రూ. 20 లక్షల ఇన్సూరెన్స్ పథకంలో చేరారు దీంతో బాధితుని భార్య తలారి స్వప్నకు మేనేజర్ సోమవారం రూ. 20 లక్షల చెక్కును అందజేశారు. బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ ఎస్బిఐ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

-మండల వ్యవసాయ అధికారి రచన



ముధోల్:24జూన్(తెలంగాణ పత్రిక)

నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి రచన అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈనెల 30 తేదీ వరకు రైతు వేదికల్లో విత్తనాల మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ఏడు రకాల వరి వంగడాలను మాత్రమే సాగు చేయాలని సూచించినందన్నారు. రైతులు మంచి డిమాండ్ ఉన్న వీటినే సాగు చేయాలన్నారు.సోయా, కందులు, వేరుసెనగ, కూరగాయలు, తదితర పంటలు సాగు చేయాలని సూచించారు. దీంతో నానో యూరియా, డిఏపి,సోయా,కంది విత్తనాలను ప్రదర్శించారు రైతులకు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు భూమేష్,రమేష్, రిషి కేష్, రైతులు పాల్గొన్నారు.

## అర్షం దిలీప్ కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం

ఆత్మకూరు, జూన్ 24: (తెలంగాణ పత్రిక):




ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన అరిషం దిలీప్ కుమార్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టాను ప్రకటించింది.ఉస్మానియా యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగంలో ప్రొఫెసర్ పి. విష్ణుదేవ్ పర్యవేక్షణలో “ఎంపవర్‌మెంట్ ఆఫ్ విడోస్ త్రూ నాన్-గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్: ఏ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్” అనే అంశంపై ఆయన పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధనకు సంబంధించిన అన్ని అర్హతలను విజయ వంతంగా పూర్తిచేయడంతో విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం ఆయనకు డాక్టరేట్‌ను ప్రకటించింది. వితంతు మహిళల సాధికారతలో స్వచ్ఛంద సంస్థల పాత్ర, వాటి ద్వారా లభిస్తున్న సామాజిక, ఆర్థిక అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రభావం వంటి అంశాలపై ఆయన చేసిన పరిశోధన విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం దిలీప్ కుమార్ న్యూఢిల్లీకి చెందిన వల్లభభాయ్ పటేల్ చెస్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో సోషల్ వర్క్ విభాగంలో ఫీల్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామీణ, సామాజిక అభివృద్ధి అంశాలపై ఆయనకు ఉన్న ఆసక్తి, కృషి ఈ విజయానికి దోహదపడిందని సహచరులు పేర్కొన్నారు. దిలీప్ కుమార్‌కు డాక్టరేట్ రావడం పట్ల నీర్పుల గ్రామస్థులు, మిత్రులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఫ్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించి అక్షరాభ్యాసం చేయించిన ఎంఈఓ

మాడుగులపల్లి//నల్గొండ//జూన్ 24:(తెలంగాణ పత్రిక):-



మాడ్గులపల్లి మండలం లోని ప్రాథమిక పాఠశాల ఇందుగుల, పాములపాడు, చర్లగూడెం లో ఫ్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించి సామూహిక అక్షరాభ్యాసం చేయించిన మండల విద్యాధికారి సిహెచ్. వెంకటమ్మ మరియు వారితో పాటు పీస్ హెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ భిక్షం, జి పి హెచ్ ఎస్ ఇందుగుల జిహెచ్ఎం పద్మావతి, ఆగా మోత్కూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై వినోద్ కుమార్, చర్లగూడెం హెడ్మాస్టర్ నిరంజన్ రెడ్డి, పాములపాడు హెడ్మాస్టర్, వెంకన్న పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, ఎంపీపీ చైర్మన్ నాగలింగమ్మ, చర్లగూడెం ఉపసర్పంచ్ జ్యోతి, కార్యదర్శి అశోక్, విద్యార్థులు, తల్లితండ్రులు హాజరై కార్యక్రమంను విజయవంతం చేయడం జరిగింది.

## గుడుంబా విక్రయదారురాలు అరెస్ట్15 లీటర్ల గుడుంబా స్వాధీనం



ఆత్మకూరు, జూన్ 24: (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలంలోని అక్కంపేట గ్రామంలో అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న మహిళను పోలీసులు అరెస్టు చేసి 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. సీఐ ఆర్. సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం, పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్కంపేట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలోని కిరాణా దుకాణంలో నిషేధిత గుడుంబా విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు తనిఖీలు నిర్వహించగా ఊగా కవిత అనే మహిళ వద్ద 15 లీటర్ల గుడుంబా ఆరు ప్లాస్టిక్ సీసాల్లో లభ్యమైంది. గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుంచి తక్కువ ధరకు గుడుంబాను కొనుగోలు చేసి గ్రామ ప్రజలకు లీటరు రూ.400 చొప్పున విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. నిందితురాలిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం పరకాల న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు.

## శంషా రెడ్డిపల్లి తాండాలో ఉచిత వైద్య శిబిరం

-మహాలక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ

-కొమిరిశెట్టి నరేంద్ర గుప్తా



వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 24 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల పరిధిలో శంషా రెడ్డిపల్లి తాండాలో బుధవారం శ్రీ మహాలక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, వెల్దుర్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హాస్పిటల్ వ్యవస్థాపకుడు కొమిరిశెట్టి నరేంద్ర గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో డాక్టర్ శ్రీకాంత్ బృందం గ్రామ ప్రజలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా కొమిరిశెట్టి నరేంద్ర గుప్తా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి తోడ్పడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వృద్ధులు నాణ్యమైన వైద్య సేవలు పొందేందుకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో వచ్చిన ప్రజలకు డాక్టర్ శ్రీకాంత్ వైద్య సలహాలు అందించి, అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరానికి గ్రామస్తులు విశేషంగా హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

-ఈవో అన్వర్ అలీ




ముధోల్:24జూన్(తెలంగాణ పత్రిక)

పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ముధోల్ గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వార్డుల్లో తిరుగుతూ డ్రైనేజీలు, చెత్త సేకరణ వాహనల పనితీరును పరిశీలించారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి చెత్త వాహనంలో వేయాలన్నారు. ముధోల్ గ్రామ అభివృద్ధికై ఇటీవల రెండు నూతన చెత్త వాహనాలను కొనుగోలు చేశామన్నారు. ప్రతిరోజు కాలనీలో చెత్త వాహనాలు యధావిధిగా వస్తాయన్నారు. ఇప్పటికే ఆయా వార్డుల్లో మురికి కాలువలను తీయడం జరిగిందన్నారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను బయట వేయకూడదని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను జరుగుతుందన్నారు

## చెరువులను కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

-మిర్యాలగూడ నియోజకవర్గానికి హైడ్రా తీసుక రావాలి సిపిఐ బంటు

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 24:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ నియోజకవర్గం లో ఉన్న చెరువులను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతిపత్రం అందజేయడం జరిగింది. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో గొలుసు కట్టు చెరువులు అన్యాక్రాంతానికి గురి అవ్వటం జరుగుతుందని ముఖ్యంగా మిర్యాలగూడ పట్టణానికి ఆనుకొని ఉన్నటువంటి యాదగిరిపల్లి పందిర్లపల్లి చెరువు గతంలో అందాజ 750ఎకరాల విస్తీర్ణం కలిగినటువంటి భూమి రోజురోజుకు అన్యాక్రాంతానికి గురి అవుతున్నది గతంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళన చేపట్టడంలో చెరువు చుట్టూ బౌండర్లు ఫిక్స్ చేసి అక్కడక్కడ సిమెంటు కంకరతో కలిపిన స్తంభాలను హద్దులు పెట్టడం జరిగినది దానికి ఆనుకొని ఉన్న రైతులు యాదగిరి పల్లి తాళ్లగడ్డ సైడులో ఆ హద్దుల గుర్తులను పొక్కిలిళ్ల ద్వారా తొలగించి చెరువు లోపలికి బాధడం జరిగినది. బౌండరీ పిక్స్ చేసిన హద్దులను దగ్గర చెరువులకు ఆనుకొని ఉన్న రైతులు చెరువులు బోర్లు వ్యవసాయ బావులు తీసి హద్దులు పెట్టుకోవడం జరిగినది. ఇట్టి విషయాన్ని ఎవరు కూడా అడిగే పరిస్థితి లేదు మిర్యాలగూడకు హైడ్రా తీసుకువచ్చి గతంలో నల్లగొండ రోడ్డు ఆనుకొని ఉన్న చెరువులు అదే విధంగా శెట్టిపాలెం మనకు చిత్రపరక వాగు వరకు ఆనుకొని ఉండి రామచంద్ర గూడెం ఊరుకు ఆనుకొని ఉండి ఇంత విస్తీర్ణం కలిగినటువంటి చెరువు యాదగిరి పెల్లి తాళ్లగడ్డ కట్టవైపు తప్ప చుట్టూ ఆక్రమణకు గురి అయిందని వారన్నారు దీనిని వెలుగులోకి తీయాలంటే మిర్యాలగూడకు హైడ్రా తీసుకొని రావాల్సిందేనని విజ్ఞప్తి చేసారు. చెరువు చుట్టూ బౌండరీలు ఫిక్స్ చేసి చెరువుల చుట్టూ రింగ్ రోడ్డు వేసి దానిని చెరువు చుట్టూ పార్కింగ్ ఏర్పాటు చేసి మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తా ఉందని వారన్నారు. గత 15 సంవత్సరాల క్రితం చెరువు చుట్టూ మినీ ట్యాంక్ బండ్ చేస్తామని చెప్పి ఆనాటి నుండి నేటి వరకు ఆ ఊసును అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని మర్చిపోవడం జరిగిందని వారు అన్నారు. ఆ చుట్టూ ఉన్నటువంటి రైతులను తొలగించాలంటే అందరికీ మొహమాటలు ఎక్కువైనాయి అందుకే మిర్యాలగూడకు హైడ్రా యుద్ధ ప్రాతిపదిక పైన తెచ్చి పందిళ్ళపల్లి చెరువు ఆక్రమణకు గురికాకుండా చూడాలి అని మిర్యాలగూడ చిన్న చెరువు కూడా ఆక్రను గురైందని వారు అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో చెరువులకు చుట్టూ ఆనుకొని ఉన్న రైతులు చెరువులను ఆక్రమణ చేసినారని గొలుసుకట్టుగా ఉన్న చెరువులను గుర్తించి ఆ చెరువులన్నీటిని కాపాడాలని వారన్నారు, ఆ చెరువులు ఉండటం వలన చుట్టుపక్కల పది కిలోమీటర్ల భూగర్భ జలాలు ఇంకిపోకుండా ఉంటాయని రైతులను నియోజకవర్గ పరిధిలోని కొంత వ్యవసాయానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మిర్యాలగూడ మండల కార్యదర్శి ఏ రామలింగం, రైతు సంఘం నాయకులు జిల్లా కనకయ్య, గూగుల్ యాదగిరి, కృష్ణ, వెంకటయ్య, వెన్నెల వెంకన్న, మండల సమితి సభ్యులు ఎస్కే షమీం, గువ్వల మట్టయ్య, టి వసంతం, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

-త్రాగునీటి కొరత తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి అందించాలి . ఎండి ఇలియాస్ ఖాన్

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 24:(తెలంగాణ పత్రిక):



మిర్యాలగూడ పట్టణంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉండటం వలన ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్ డ కౌన్సిలర్లు అన్నారు.మిర్యాలగూడ పట్టణంలోని 48వార్డుల ప్రజలు తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు అని అన్నారు. గత 10రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పైప్‌లైన్ మరమ్మతు పనులు ఎప్పుడు పూర్తవుతాయో, నీటి సరఫరా ఎప్పుడు పునరుద్ధరించబడుతుందో స్పష్టత లేకపోవడం ప్రజల ఆందోళనను మరింత పెంచుతోంది. ఈ నేపథ్యంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, సాధ్యమైనంత త్వరగా నీటి సరఫరాను పునరుద్ధరించాలని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల తరఫున డిమాండ్ చేస్తున్నాము. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని కోరుతున్నాము. ఈ అంశంపై నేడు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి కి వినతిపత్రం సమర్పించి, ప్రజల ఇబ్బందులను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రజల సంక్షేమం దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. కార్యక్రమములో పెద్ది శ్రీనివాస్ గౌడ్, గడ్డం దీపిక,తిరుమలగిరి వజ్రం, అంజిబాబు, వడ్డేపల్లి శ్రీనివాస్, లావురి సుధాకర్, జన్నపాల కిరణ్, తిరంశెట్టి కోటేశ్వర రావు, పునాతి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ ప్రసన్న కుమార్





-రికార్డుల పరిశీలన.. నిర్వహణపై సంతృప్తి వ్యక్తం

పాపన్నపేట, జూన్ 24:(తెలంగాణ పత్రిక)

స్థానిక పోలీస్ స్టేషన్ బుధవారం మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసుల నమోదు పుస్తకాలు, సీసీ కెమెరాల పనితీరు, మాల్ఖానా నిర్వహణ, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ తీరు, స్టేషన్‌లో అమలు చేస్తున్న విధానాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.పోలీస్ సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది విధి నిర్వహణ తీరును పరిశీలించిన డీఎస్పీ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ సేవలు మరింత సమర్థవంతంగా అందిం చాలని సూచించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండటంతో సిబ్బందిని అభినందించారు.ఈ తనిఖీలో సీఐకృష్ణమూర్తి , ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఎ ఎస్ ఐ తుక్కయ్య , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలో కోడంగల్ పాదయాత్ర ను విజయవంతం చేయండి

-జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 24



ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను ఎలాంటి కాలయాపన లేకుండా వెంటనే ప్రారంభించాలి. ఈనెల 28వ తేదీ ఆదివారం రోజున చేవెళ్ల వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి కొడంగల్ ముఖ్యమంత్రి నియోజకవర్గం వరకు, ఉద్యమకారుల భారీ ర్యాలీ.జగిత్యాల జిల్లా నుండి 5, జిల్లాకు ఐదు కార్ల చొప్పున 165 కార్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి బయలుదేరుటకు సన్నాహాలు. కమిటీ తన నివేదికను త్వరగా ముఖ్యమంత్రికి సమర్పించాలి. ఐకాలయాపన చేస్తే చూస్తూ ఊరుకోం.అని ఉద్యమకారులు ఆవేదనతో ఉన్నారు కేకే కమిటీ కాలయాపన కమిటీ అనీ విమర్శలు చెలరేగుచున్నాయి అందువలన ప్రభుత్వం కు ఒకటే విజ్ఞప్తి ఆనాడు స్వర్గీయ ఇందిరా గాంధీ పేరు ప్రతిష్టలు ఎలా వచ్చాయో నేడు రేవంత్ రెడ్డి కి అదే విధంగా స్థిర స్థాయిలో మీ పేరు తెలంగాణ ఉద్యమ కారుల గుండెల్లో నిలిచి పోతుంది అని జవ్వాజి శంకర్ అన్నారు అదే విధంగా ఉద్యమకారుల ఫోరం కృషి ఫలితంగానే కమిటీ ఏర్పాటు ప్రక్రియ జరిగింది అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో గౌరవ సలహా దారులు కొల్లూరి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు,జిల్లా అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుముల్ల ఉమేందర్, నియోజకవర్గ కన్వీనర్ కొండ్ర ప్రేమ్ జిల్లా కోశాధికారి గంగారెడ్డి, దేవరశెట్టి జనార్దన్,జుట్టు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు సహకరించాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 24

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పకడ్బందీగా, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత కోరారు. సర్ కార్యక్రమం అమలులో జగిత్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు. బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శన చేపట్టి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి నింపిన ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి సేకరిస్తారని తెలిపారు.ఈ ప్రక్రియలో బీఎల్ఏలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు.జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ,జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు.బీఎల్‌వోలు ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, ఫారం అందని వారు లేదా పొరపాటున జాబితాలో చేరని అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని తెలిపారు. బి ఎల్ వో లు బిఎల్ఏ లకు పూర్తిస్థాయిలో సర్ కార్యక్రమం పై శిక్షణ కల్పించారని పేర్కొన్నారు.




ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్సీసీ వాలంటీర్ల సహకారాన్ని కూడా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పుల కోసం ఫారం-8, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6 వినియోగించాలని సూచించారు. సర్ కార్యక్రమంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ లు, రాజకీయ పార్టీ ప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ ప్రేమికుడు తొర్రెం లచ్చాన్న (లచ్చాలు)

**-ప్రభుత్వం గుర్తించాలి: ప్రజా పోరాట సమితి డిమాండ్**

వాజేడు తెలంగాణ పత్రిక జూన్ 24.

నిరుపేద కూలీ అయినా, సమాజం పట్ల బాధ్యతతో పర్యావరణాన్ని కాపాడుతున్న పేరూరు గ్రామానికి చెందిన తొర్రెం లచ్చాలు సేవలు ఎంతో అభినందనీయమని ప్రజా పోరాట సమితి వాజేడు మండలం అధ్యక్షులు ముత్తేబోయిన మహేందర్ కొనియాడారు. బుధవారం వాజేడు మండలం పేరూరు గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లకు నీళ్లు పోస్తున్న లచ్చాలును ఆయన స్వయంగా కలిసి, శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ముత్తేబోయిన మహేందర్ మాట్లాడుతూ. పేరూరు పంచాయతీకి చెందిన సాధారణ కూలీ అయిన తొర్రెం లచ్చాలు గత కొన్ని ఏళ్లుగా రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను కంటికి రెప్పలా కాపాడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కఠినమైన ఎండాకాలంలో కూడా ఆ మొక్కలు ఎండిపోకుండా, సుదూరంలో ఉన్న చెరువు నుండి కావిడితో నీళ్లు తెచ్చి పోస్తూ వాటిని వృక్షాలుగా మార్చారని కొనియాడారు.

**-అధికారుల నిర్లక్ష్యంపై అసంతృప్తి:**

ఇంత కాలంగా ఒక సామాన్య వ్యక్తి సమాజం కోసం ఇంత గొప్ప మంచి పని చేస్తున్నా... ఇక్కడి ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కనీసం గుర్తించకపోవడం అత్యంత బాధాకరమని మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి పర్యావరణ ప్రేమికులకు సరైన గుర్తింపు లభించడం లేదని విమర్శించారు.

**-కలెక్టర్‌కు విజ్ఞప్తి -- ప్రధాన డిమాండ్లు :**

ఈ విషయమై జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేకంగా స్పందించాలని ముత్తేబోయిన మహేందర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజా పోరాట సమితి తరపున ప్రభుత్వానికి ఈ క్రింది విజ్ఞప్తులను చేసారు: ఆర్థిక భరోసా: లచ్చాలు చేస్తున్న నిస్వార్థ సేవకు గాను ప్రభుత్వం తక్షణమే అతనికి ఆర్థిక భరోసా కల్పించాలి. ప్రభుత్వ ఉద్యోగం: లచ్చాలు నిరుపేద కూలీ కావడంతో, అతని జీవనోపాధి కోసం స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోనే అతనికి ప్రభుత్వ ఉద్యోగం (గ్రీన్ అంబాసిడర్ లేదా ప్లాంటేషన్ సూపర్‌వైజర్ వంటి పోస్టు) కల్పించాలి. అధికారిక గుర్తింపు: ప్రభుత్వ పర్యావరణ అవార్డులకు లచ్చాలు



పేరును పరిశీలించి, అతనిని అధికారికంగా సత్కరించాలి.స్వార్థం నిండిన ఈ రోజుల్లో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా పచ్చదనం కోసం పరితపిస్తున్న లచ్చాలు లాంటి వ్యక్తులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని మహేందర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి రాము కుమార్, గోగు నర్సింహారావు, గగ్గూరి నాగేంద్ర బాబు పాల్గొన్నారు

# బాన్సువాడలో ఆహార భద్రత అధికారి ఆకస్మిక తనిఖీలు

**- నిబంధనలు ఉల్లంఘించిన వారికి హెచ్చరిక**

కామారెడ్డి, జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)

కామారెడ్డి జిల్లాబాన్సువాడలోని పలు హోటళ్లు, రిటైల్ దుకాణాల్లో ఆహార భద్రత అధికారి జి. విక్రమ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో అపరిశుభ్రంగా నిల్వ చేయడం, ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు వాడటం గుర్తించి నిర్వాహకులను ఆహార భద్రత అధికారి తీవ్రంగా హెచ్చరించారు. పరిసరాల పరిశు భ్రత, సిబ్బంది వ్యక్తిగత శుభ్రత లోపించింది. అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాల, హైదరాబాద్‌కు పంపించారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా ఎఫ్ ఎస్ ఎస్చట్టం-2006 ప్రకారం చర్యలు తీసుకుంటారు. హోటళ్లు, దుకాణాల యజమానులు పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది శుభ్రత పాటించాలని, రిటైల్ వ్యాపారులు ఎఫ్ ఎస్ ఏ ఐలేబులింగ్ నిబంధనలు తప్పక పాటించాలని



ఆహార భద్రత అధికారి ఆదేశించారు.

# రోగుల సేవకు చేయూతగా రామవరం మిత్రమండలి

## ఓఆర్ఎస్ ద్రవం కోసం స్టీల్ క్యాన్ అందజేత

కొత్తగూడెం, జూన్ 24 (తెలంగాణ పత్రిక ఆర్‌సి):

రామవరం అర్బన్ హెల్త్ సెంటర్‌కు వచ్చే రోగులు, వృద్ధులు, ఎండ తీవ్రతకు ఇబ్బంది పడుతున్న వారికి వేసవిలో ఓఆర్ఎస్ ద్రవం అందుబాటులో ఉండేలా రామవరం మిత్రమండలి ముందుకు వచ్చింది. ఈ మేరకు ఓఆర్ఎస్ ద్రవం కలిపి అందించేందుకు స్టీల్ క్యాన్, జగ్గును అర్బన్ హెల్త్ సెంటర్ హెడ్ నర్స్ శంకరమ్మకు అందజేశారు. రామవరం అర్బన్ హెల్త్ సెంటర్‌లో కొంతకాలంగా వైద్యుల కొరత ఉన్నప్పటికీ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో హెడ్ నర్స్ శంకరమ్మ చూపుతున్న అంకితభావం అభినందనీయమని మిత్రమండలి సభ్యులు పేర్కొన్నారు. ప్రతి రోగిని క్రమపద్ధతిలో పరిశీలిస్తూ, అవసరమైన పరీక్షలు చేయిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తగిన మందులు అందించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫర్ చేస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేస్తున్న శంకరమ్మ సేవలను గుర్తించి ఈ కార్యక్రమం చేపట్టినట్లు రామవరం మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు పోలంపల్లి సురేందర్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో మిత్రమండలి కార్యదర్శి అజ్మీరా బాలాజీ నాయక్, గౌరవాధ్యక్షులు ఆవునూరి చంద్రయ్య, ప్రముఖ వస్త్ర వ్యాపారి నిర్దారిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణకు నిరంతర పోరాటం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్**




ముధోల్:24జూన్(తెలంగాణ పత్రిక)

సేవ్ ఎడ్యుకేషన్ -సేవ్ యువర్ ఫ్యూచర్ అనే నినాదంతో విద్యా రంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి బీ. పోతన్న యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఛాత్రోన్కి గూంజ్ -- కోటకి కార్యక్రమానికి మద్దతుగా నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులుజిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్ మాట్లాడుతూ.. దేశంలోని యువత, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు లక్ష్యంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రతి మండలం, గ్రామాల్లో ఛాత్రోన్కి గూంజ్ -- కోటకి కార్యక్రమాలను నిర్వహించే సంతకాలు సేకరణ చేపట్టాలని పాటి శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస



చేగుంట 24జూన్ (తెలంగాణ పత్రిక)

మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో ప్రాథమిక పాటశాలలో మొదటి తరగతి విద్యార్థి విద్యార్థినులకు సామూహిక అక్షరాభ్యాస నిర్వహించడం అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ జ్యోతి రామ్ రెడ్డి ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్.గ్రామ కార్యదర్శి. మాధవి. వార్డు సభ్యులు నరసింహులు నవీన్ రాజు నవీన్ శ్యామల మణెమ్మ మరియు ఉపాధ్యాయులు.మురళి.షాహెద్. అంగన్వాడీ టీచర్లు బుజ్జమ్మ బాల లక్ష్మి మరియు విద్యార్థి విద్యార్థినులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల విద్యార్థినిని ప్రేమ పెళ్లి చేసుకున్న లెక్చరర్ పై చర్యలు ఏవి

**-మరదలితోనిశ్చితార్థం,కళాశాల విద్యార్థినితో ప్రేమ పెళ్లి....**

పాపన్నపేట, జూన్ 24:(తెలంగాణ పత్రిక)



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ పాపన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ABVP స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల చదువుకున్న ఒక విద్యార్థినిని అదే కళాశాల సివిక్స్ లెక్చరర్ దేవదాస్ అనే సార్ ప్రేమ వ్యవహారం నడిపిస్తూ ఆ విద్యార్థినిని తల్లిదండ్రులకు తెలవకుండా తీసుకెళ్లి పెళ్లి చేసుకొని తొమ్మిది రోజులు కావస్తున్న కనీసం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి మేడం గారు ఆ లెక్చరర్ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా విషయాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు, విద్యార్థులకు సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన గౌరవప్రదమైన ఉపాధ్యాయుల వృత్తిలో ఉండి ఉపాధ్యాయ వృత్తికే కలంకంగా మారి విద్యార్థులతో ప్రేమ వ్యవహారం నడిపించిన సివిక్స్ లెక్చరర్ దేవదాస్ ని వెంటనే విధులనుండి తొలగించి మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఇదేవిధంగా వ్యవహారంపై ఇప్పటికే కూడా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చర్యలు తీసుకోకుండా పట్టించుకోకుండా ఉంటే విద్యార్థుల ఆగ్రహానికి తప్పరు అని హెచ్చరించారు.

# మేడేపల్లి లక్ష్మీనారాయణ సంవత్సరికం సందర్భంగా ఘన నివాళులు



కొత్తగూడెం:జూన్ 24(తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రథమ అధ్యక్షులు మేడేపల్లి ఎల్లయ్య గారి ఏకైక కుమారుడు మేడేపల్లి లక్ష్మీనారాయణ గారి సంవత్సరిక కార్యక్రమం సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. సమాజ సేవ పట్ల ఆయనకు ఉన్న అభిమానం, అందరితో ఆప్యాయంగా మెలిగే స్వభావం ఎప్పటికీ గుర్తుండిపోతుందని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రముఖ సామాజికవేత్త, రిపోర్టర్ కురిమల శంకర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ పాల్గొని నివాళులు అర్పించారు. మేడేపల్లి లక్ష్మీనారాయణ గారి కుమారులు మేడేపల్లి కిరణ్, దీపు సతీష్, భూపతి శ్రీనివాసరావు తదితర కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో సంవత్సరిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఉజ్వల భవిత

-పిఆర్టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ




జగిత్యాల జూన్ 24 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారే అన్ని రంగాల్లో ముందుంటారని పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు.ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు కోరుట్లలో పనిచేస్తూ ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న చీట్నేని కృష్ణ మోహన్ రావు స్కూల్ అసిస్టెంట్ సోషల్ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కార్పొరేట్ స్థాయిలో ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలకు ఆకర్షితులు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా కృష్ణమోహన్ రావు పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని అన్నారు.అనంతరం కృష్ణమోహన్ రావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరేశం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్, పిఆర్టియు టి ఎస్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ వాజిద్ , జక్కుల నవీన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

-సర్ప్రక్రియపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

కామారెడ్డి, జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లానిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పర్యటించి, గ్రామంలోని బూత్ లెవల్ ఏజెంట్లు తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై బి ఎల్ ఎలు పూర్తి అవగాహనతో ఉండి, ఓటరు జాబితాలో జరిగే ప్రతి మార్పును నిశితంగా పరిశీలించాలని సూచించారు.ఓటర్ల హక్కులను పరిరక్షించడం ప్రతి బిఎల్ఏ బాధ్యత అని పేర్కొన్న ఆయన, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే అనర్హమైన మార్పులు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో బిఎల్ఎల పాత్ర అత్యంత కీలకమని, యేసయ్యప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి పై గల3 క్రిమినల్ కేసులు కొట్టివేత

కామారెడ్డి, జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకంగా 2023 సంవత్సరంలో నిర్వహించిన ప్రజా ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో నమోదైన మూడు క్రిమినల్ కేసులను హైదరాబాద్ నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. ప్రజల ఆస్తులు, రైతుల భూములు , పట్టణ వాసుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన ధర్నాలు, బతుకమ్మ కార్యక్రమాలు, వంటావార్పు, ర్యాలీలు తదితర ప్రజాస్వామ్య నిరసన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి పాల్గొని ప్రజలకు మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనపై నమోదైన మూడు కేసులను కోర్టు సమగ్రంగా పరిశీలించి, కేసుల్లో అభియోగాలను కొనసాగించేందుకు తగిన ఆధారాలు లేవని నిర్ధారించి వాటిని కొట్టివేసినట్లు న్యాయవాదులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి తరఫున వాదనలు వినిపించిన అడ్వకేట్లు ఎల్. ప్రభాకర్ రెడ్డి, వై. రాములు, టి. ఉదయ్ రాజ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన



ఆందోళనల్లో పాల్గొనడం నేరంగా పరిగణించలేమని, న్యాయస్థానం వాస్తవాలను పరిశీలించి న్యాయం చేసినట్లు తెలిపారు.

# సి.ఇ.ఆర్ క్లబ్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ






భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 24

సి.ఇ.ఆర్ క్లబ్, రుద్రంపూర్ వార్షికోత్సవ వేడుకలు బుధవారం సాయంత్రం 4 గంటలకు రుద్రంపూర్‌లోని సి.ఇ.ఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎంవి. నరసింహారావు హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులలో ఐక్యత, స్నేహభావం, సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో సి.ఇ.ఆర్ క్లబ్‌లు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వినోదంతో పాటు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా క్లబ్‌లు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తు లో కూడా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని క్లబ్ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం 01.01.2024 నుండి 31.12.2025 వరకు క్లబ్ సభ్యత్వ చందా చెల్లించిన అర్హులైన సభ్యులకు బహుమతులు అందజేశారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎంవి. నరసింహారావు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె గట్టయ్య , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఎస్ సుధాకర్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సత్తుపల్లి , కోటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ ఐఎన్టియుసి సత్తుపల్లి, వి సీతారాం జాయింట్ సెక్రెటరీ సి.ఇ.ఆర్ క్లబ్, ఏ ఉపేంద్ర బాబు జనరల్ సెక్రెటరీ (సీఎంవో ఏఐ) కొత్తగూడెం ఏరియా. ఎల్. తిరుపతి (పర్సనల్ మేనేజర్) ,జి హరీష్ (డివైపిఎం), ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ చిలక రాజయ్య ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ భూక్య రమేష్ ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సి.ఇ.ఆర్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఐకేపీ--డీఆర్డీఏ--ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం






-ఉద్యోగులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఐకేపీ, డీఆర్డీఏ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి ప్రత్యేక ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్ఫ్ ఎలక్షన్ ఇన్సూరెన్స్ టి పి ఏ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 263 మంది ఉద్యోగులు పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయిలు (షుగర్), ఈసీజీ, 2డీ ఎకో, కంటి పరీక్షలు తదితర వైద్య పరీక్షలను నిపుణులైన వైద్యులు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్య సూచనలు, తదుపరి చికిత్సలపై సలహాలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజాసేవలో నిరంతరం కృషి చేస్తున్న ఉద్యోగులకు ఆరోగ్య పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు. విధి నిర్వహణలో పని ఒత్తిడి, ప్రయాణాలు, క్షేత్రస్థాయి బాధ్యతల మధ్య ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణంలోనే వైద్య సేవలు అందించడం వల్ల ఉద్యోగులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ సీఈవో, రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ దివ్య దేవరాజన్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం, సేవల సామర్థ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నాయని, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించడం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెరిగి పనితీరు మెరుగు పడుతుందని అన్నారు.శిబిరాన్ని అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి, డీఆర్డీఓ దామోదర్ రెడ్డి, అదనపు డీఆర్డీఓ విజయలక్ష్మి సందర్శించి వైద్య సేవల అమలును పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణలో ఎలక్షన్ కోఆర్డినేటర్ పవన్ కీలక పాత్ర పోషించారు. ఆరోగ్య శిబిరంలో యశోద ఆసుపత్రి వైద్య బృందంతో పాటు నిజామాబాద్‌కు చెందిన మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొని సేవలందించారు. ఉద్యోగుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడంతో పాటు, ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేయడంలో ఈ శిబిరం ఉపయోగకరంగా నిలిచిందన్నారు.

# ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశం

-ఎస్సీ వాడలో లబ్ధిదారుల ఆనందంలో పాలు పంచుకున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

కామారెడ్డి, జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మల్లూర్ గ్రామంలోని ఎస్సీ వాడలో నిర్మించిన ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశాన్ని నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, పేద ప్రజలకు గౌరవ ప్రదమైన నివాసం కల్పించడమే ఇంద్రమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇంద్రమ్మ ఇల్లు కల సాకారం కావడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,



కార్యకర్తలు, గ్రామస్థులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అప్రమత్తం ఉండాలి







-వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కరించాలి.

-మాదక ద్రవ్యాల నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలి

-ములకలపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 24

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ములకలపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం నాడు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారిగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులను, ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. గంజాయి హాట్ స్పాట్ లను గుర్తించి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలి అని తెలిపారు. గంజాయి వంటి మత్తుపదార్థాలు అక్రమ రవాణా చేసిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తా అని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తో పాటు అధికారులు సిబ్బంది మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ ఆర్. సతీష్ కుమార్,సీఐ సతీష్, ఎస్సై మధు ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

చందుర్తి, జూన్ 21,తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథి గా బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు ఆది శ్రీనివాస్‌ను శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ. ఈ దేవాలయ నిర్మాణం లో పాలు పంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆలయ నిర్మాణం చేసుకోవాలని ఆలోచన వచ్చినప్రతీ ఒక్కరికీ, సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడూ కిష్టంపేట గ్రామం సుభిక్షంగా ఉండాలని పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం అందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో చందుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్,రుద్రంగి ఏ ఎంసి డైరెక్టర్ లచ్చిరెడ్డి,కిష్టంపేట సర్పంచ్ మొకానపెల్లి దేవరాజు,మరిగడ్డ సర్పంచ్ దూది మనీషా-శ్రీనివాస్ , బండపల్లి సర్పంచ్ కటకం మల్లేశం, ఆశిరెడ్డి పల్లె సర్పంచ్ బొజ్జ మల్లేశం, కిష్టంపేట నాయకులు, నాగిరెడ్డి, సత్తి రెడ్డి, బాణాల లక్ష్మారెడ్డి, కంబోజి తిరుపతి, మ్యాదరి రాములు, పోతుగంటి రఘుపతి, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇల్లు - నిరుపేదలకుభరోసా

-నూతన వస్త్రాలు అందజేసిన మాజీ జెడ్పీటిసి తీగల తిరుమలగౌడ్

కామారెడ్డి ,జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో నిరుపేదల సొంతింటి కల సాకారం ఇందిరమ్మ ఇళ్ల తో పేదల గూడు భద్రం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. ఈ పథకం ద్వారా మంజూరైన గృహాలు కేవలం గోడలు మాత్రమే కాదు, నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీక లని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. మర్రి జమున - రాజు , దుంపటి రాధిక- గంగ రాం దంపతులకు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం లో దోమకొండ మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్ వస్త్రాలు సమర్పించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత గూడు కల్పించడం.సంక్షేమ పథకాల అమలు చేస్తామని తెలిపారు. గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ జెడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలో భాగముగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రత్యేక చొరవతో దోమకొండ మండల కేంద్రంలో గణనీయంగా 161ఇళ్లు మంజూరయ్యాయి. మార్కౌట్ 158, బేస్మెంట్ 121, గోడలు 89, స్లాబ్ లెవెల్ 55, కంప్లీట్ అయినవి 25 అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయి. పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వంమని నిరుపేదల కష్టాలను గుర్తించి వారికి శాశ్వత నివాసం కల్పించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ వేడుకలో లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీతారాం మధు మాజీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, గోపాల్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ నర్సింలు, నేతుల సుధాకర్ రాజేందర్, అబ్రబోయిన రాజేందర్, మెడికల్ రాజు, కలీం అబ్రబోయినస్వామి,తదితరులు ఉన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలి

-ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 25వ తేదీ నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందించాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆర్డీవోలు, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల పరిధిలోని తహసీల్దార్లు (ఏఈఆర్ఓలు), సీడీపీఓలతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తహసీల్దార్లు తమ పరిధిలోని బీఎల్ఓల ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయించాలని సూచించారు. గుర్తింపు కార్డులతో బీఎల్ఓలు, బీఎల్ఏలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్ఐఆర్ ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదీ లేదో పరిశీలించాలని తెలిపారు. జనగణనలో రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానంలో నిలవడం పట్ల తహసీల్దార్లు, సంబంధిత అధికారులను కలెక్టర్ అభినందించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కేఎస్‌టీ కుమారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారూ



## ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూలై 24

చిన్నశంకరంపేట: గిరిజనుల ఆరాధ దైవం శ్రీ భవాని మాత సేవాలాల్ మహారాజ్ అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి -- గెరిల్లా తండా లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొన్నారు. ఉదయం ఆలయంలో గణపతి పూజ, పుణ్యా వచనం, నవగ్రహ ఆరాధన, పరివాహ దేవత హోమం, ఆరాధన బ్రహ్మ కలశ స్థాపన, జలాధివాసం, అగ్ని ప్రతిష్ట, పుణ్యా వచనం, దేవతా పూజ, ఎంత ప్రతిష్ట , విగ్రహ ప్రాణప్రతిష్టత, ధ్వజనువహణము, ప్రతిష్టత రుద్ర చండి, హోమము పూర్ణాహుతి,వంటి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏటా శ్రీ భవాని సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని గిరిజనులు ఆరాధ్య దైవంగా పూజిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హలావతి మోహన్ నాయక్, గిరిజనులు పాల్గొన్నారు.

## మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ సన్మానించిన కైలాస శ్రీనివాస్ రావు

కామారెడ్డి, జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలో మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ని బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ , తెలంగాణ ఆర్యవైశ్య ఉపాధ్యక్షులుకైలాస్ శ్రీనివాస్ రావ్ శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు ఆర్యవైశ్య మహాసభ రీజినల్ చైర్మన్ శనిశెట్టి గౌరీశంకర్ కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య యూవజన అధ్యక్షులు పెన్సిల్వార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్



ఓదెల జూన్ 24తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ హాజరై పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు ఈ సందర్భంగా సర్పంచ్ రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని విధాల సౌకర్యాలతో మెరుగైన విద్య అందించేందుకు అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు అంతేకాకుండా తల్లిదండ్రులు విద్యార్థులపై ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తేనే విద్యార్థులు ప్రయోజకులు అవుతారని తప్పకుండా తల్లిదండ్రులు ఆ దిశకు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోష్ ఉపాధ్యాయురాలు సుమలత గ్రామ కార్యదర్శి అమూల్య ఫ్రీ ప్రైమరీ బోధకురాలు పద్మ మరియు మానస తో పాటు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు

## ప్రభుత్వ పాఠశాలపై నమ్మకానికి నిదర్శనం

### ఉప సర్పంచ్ జితేందర్ తన కుమారుడిని ప్రభుత్వ బడిలో చేర్పింపు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

మానవాడ గ్రామంలో ఉప సర్పంచ్ జితేందర్ ఆదర్శంగా నిలిచారు. తన కుమారుడిని ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి తల్లిదండ్రులు ఉప సర్పంచ్, సర్పంచ్‌లను ఆదర్శంగా తీసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జితేందర్ సతీమణి, జనగం లక్ష్మణ్, హెంగో వార్డు మెంబర్ రామ్ చందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునః ప్రతిష్టకు రూ.1,01,116ల విరాళం



నంగునూరు, జూన్ 24(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని భక్తాంజనేయ దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమానికి నంగునూరుకు చెందిన మంగు రాధాకిషన్ రావు రూ.1,01,116ల విరాళం అందించారు. ఈ మేరకు మంగు రాధాకిషన్ రావు తన కుమారుడు లలితా ప్రసాద రావుతో కలిసి బుధవారం దేవాలయ పునః ప్రతిష్ఠా కమిటీ సభ్యులు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, పప్పు రాజు, గోనేపల్లి శివ గౌడ్, రేకులపల్లి వెంకటరెడ్డి, గుడిచంద్రారెడ్డి, వల్లపురెడ్డి రామచంద్రారెడ్డి, తదితరులకు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా మంగు రాధా కిషన్ రావు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 27వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న పునఃప్రతిష్ట కార్యక్రమాల నిర్వహణకు తమవంతుగా రూ.1,01,116ల విరాళాన్ని అందించినట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధి, పునః ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. విరాళాన్ని స్వీకరించిన ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మంగు రాధాకిషన్ రావుకు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తుల సహకారంతో ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పునఃప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దంత శిబిరం




ఇల్లంతకుంట జూన్ 24 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జగన్ మోహన్ రావు సహకారంతో బుధవారం జరిగిన ఈ శిబిరంలో విద్యార్థులకు దంత పరీక్షలు చేసి నోటి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. దంత వైద్యులు డాక్టర్ స్నేహ, డాక్టర్ ఆకాంక్ష, డాక్టర్ ప్రియాంక విద్యార్థులను పరీక్షించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. సరైన పద్ధతిలో బ్రష్ చేయడం, చక్కెర ఎక్కువగా ఉన్న పదార్థాలు తగ్గించడం గురించి విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతూ విద్యార్థుల్లో దంత ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు సహకరించిన శ్రీరామ హాస్పిటల్ వైద్య బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీరామ హాస్పిటల్‌లో ప్రతిరోజూ దంత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. దంత సమస్యలతో బాధపడే ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే నిపుణుల సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ చంద్ర, ప్రదీప్ రెడ్డి, డెంటల్ అసిస్టెంట్ లత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హామీ



కామారెడ్డి , జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో అర్హత ఉన్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హామీ ఇచ్చారు. డీపీఆర్వో నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ టీయుడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన ధర్నా నేపథ్యంలో కలెక్టర్ యూనియన్ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరిపారు. సమావేశంలో జర్నలిస్టులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో 273 కార్డులకు ఆమోదం లభించినా కొన్ని మాత్రమే పంపిణీ చేశారని, మిగతా వాటికి డీపీఆర్వో అనవసర కొర్రీలు పెడుతున్నారని తెలిపారు. బస్ పాసుల విషయంలోనూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. సదరు అధికారిని వెంటనే బదిలీ చేయాలని లేదా శాఖకు సరెండర్ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, అక్రిడిటేషన్ కార్డుల విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందవద్దని, అర్హులందరికీ కార్డులు అందుతాయని భరోసా ఇచ్చారు. డీపీఆర్వో వైఖరిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించి త్వరితగతిన కార్డులు జారీ చేసే బాధ్యతను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరికి అప్పగించారు. అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో చర్చించి అర్హులందరికీ కార్డులు అందేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ హామీతో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వి. రజినీకాంత్, కార్యదర్శి తోట రాజేష్ పలు పత్రికల విలేకరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సదాశివనగర్ పోలీసులు





కామారెడ్డి, జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట్ గ్రామ వీధుల్లో అర్ధరాత్రి చీకటిలో దారి తప్పిన ఓ తల్లికి ఆరాధన డయల్ 100 ద్వారా సదాశివ నగర్ పోలీసులకు చేరింది. వెంటనే స్పందించినవారు. ఆమెను ఆమె గమ్యస్థలానికి చేరవేశారు. మతిస్థిమితం సరిగా లేక సుమారు 60 ఏళ్ల వృద్ధురాలు అయోమయంగా తిరుగుతుందని సమాచారం పోలీసులకు అందింది నైట్ పెట్రోలింగ్ లో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ఇసాక్ రంజిత్ రెడ్డి ఒక క్షణం కూడా ఆలస్యం చేయలేదు. ఇది కేవలం ఒక ఫిర్యాదు కాకుండాఓ తల్లి ఆపదలో ఉందని గ్రహించినవారు వెంటనే అప్రమత్తమయ్యారు అక్కడికి చేరుకుని గాలించగా. ముఖంపై గాయాలతో. భయంతో వణికిపోతు కనిపించింది ఆ తల్లి. ఆమెను సదాశివ నగర్ గ్రామానికి చెందిన కుర్ర సావిత్రిగా పోలీసులు గుర్తించారు. గాయాలతో ఉన్న ఆ తల్లిని వెంటనే దగ్గరికి తీసుకుని ఓదార్చి. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. స్వయంగా దగ్గరుండి చికిత్స చేయించి ధైర్యం చెప్పారు. బాధ్యత అక్కడితో తీరిపోలేదని భావించిన ఆ పోలీసులు. సావిత్రి బంధువుల కోసం ఆరా తీశారు. ఎట్టికేలకు వారిని సంప్రదించి. పూర్తి వివరాలు చెప్పి. ఆమెను సురక్షితంగా వారి చెంతకు చేర్చారు. అర్ధరాత్రి వేళ. గాయాలతో. మాట సాయం చేసే దిక్కులేక ఒంటరిగా మిగిలిన ఆ వృద్ధురాలికి పోలీసులే కొడుకులై నిలిచారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్






-ఇప్పటివరకు 2,984 ఇండ్ల నిర్మాణాలు పూర్తి

-లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించి పనులు త్వరగా పూర్తి చేయాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ పీడీ, డీఆర్డీఓ, మైనింగ్ శాఖ అధికారులతో కలిసి బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో మొత్తం 7,367 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 5,823 ఇండ్లకు ముగ్గు పోశారు. అందులో 5,054 ఇండ్లు బేస్మెంట్ లెవెల్‌కు, 4,406 ఇండ్లు గోడల లెవెల్‌కు, 4,091 ఇండ్లు స్లాబ్ లెవెల్‌కు చేరుకోగా, 2,984 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ముగ్గు పోసిన లబ్ధిదారులతో వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బేస్మెంట్ దశలో ఉన్న ఇండ్లను గోడల స్థాయికి, గోడల స్థాయిలో ఉన్న వాటిని స్లాబ్ దశకు, తదుపరి దశలో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి ఎంపీడీఓ రోజువారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించాలని, తమకు కేటాయించిన లక్ష్యాల మేరకు ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులకు ఇటుకలు, ఇతర నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మేస్త్రీలు, వడ్రంగులు, ఇతర పనివారి వివరాలను లబ్ధిదారులకు అందుబాటులో ఉంచి నిర్మాణ పనుల్లో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్ల ఫొటోలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం సకాలంలో జమ అవుతోందని తెలిపారు. జిల్లాలో ఇసుక కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా రజనీకర్ రెడ్డి




నంగునూరు, జూన్ 24(తెలంగాణ పత్రిక):

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా సిద్ధిపేట జిల్లా అధ్యక్షునిగా నంగునూరుకు చెందిన వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి నియమితులయ్యారు. బీజేపీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. నంగునూరుకు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడైన వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించిన అధిష్టానం కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్ష పదవికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా రజనీకర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను కిసాన్ మోర్చా జిలా అధ్యక్షునిగా నియమించినందుకు బీజేపీ అధిష్టానానికి, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షునికి, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది

**-నీట్ బాధితులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీకి నాయకత్వం వహించిన డిసిసి అధ్యక్షులు ఏలే మల్లి కార్జున్**

కామారెడ్డి, జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నీట్ పేపర్ లీకేజ్ ఘటనలతో దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళన నేపథ్యంలో, బాధిత విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలకు కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ నాయకత్వం వహించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జీచేపట్టినచాత్రోన్ కీ గూంజ్ కార్యక్రమానికి మద్దతుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీని ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో కామారెడ్డి చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ , గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , కామారెడ్డి పట్టణ టౌన్ ప్రెసిడెంట్ ఐరేని సందీప్ కుమార్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అజీమ్ లాలా, ఎస్సీ, ఎస్టీ, సెల్ అధ్యక్షులు, వివిధ మండలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, డిసిసి కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, విద్యార్థి యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొవ్వొత్తులు వెలిగించి నీట్ పేపర్ లీకేజ్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ఘటనలు దేశంలో పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కామారెడ్డి పట్టణంలో కొవ్వొత్తుల వెలుగులతో సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తించగా, విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పోరాడుతోందనే సందేశాన్ని బలంగా చాటిందని పలువురు అభిప్రాయపడ్డారు.




# పోతురెడ్డిపల్లి గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి , జూన్ 24.

పినపాక మండలం, పోతురెడ్డిపల్లి గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాలను ఘనంగా ప్రారంభించారు. పిల్లలకు చిన్న వయసు నుంచే నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ప్రీ ప్రైమరీ సెక్షన్‌ను స్థానిక సర్పంచ్ చందర్ రావు, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కొత్తగా నిర్మించిన తరగతి గదులు రంగురంగుల చిత్రాలతో, ఆటపాటలకు అనువైన సామగ్రితో ఆకర్షణీయంగా తీర్చిద్దారు. చిన్నారులు సురక్షితంగా, ఆనందంగా చదువుకునేందుకు మరుగుదొడ్లు, తాగునీరు, ఆట స్థలం వంటి సౌకర్యాలు కల్పించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన అధికారులు “3 నుంచి 5 సంవత్సరాల వయసు పిల్లలకు ఆట ద్వారా నేర్చుకునే పద్ధతిలో విద్య బోధిస్తాం. ప్రీ ప్రైమరీ చదువు వల్ల పిల్లల మానసిక, శారీరక వికాసం పెరుగుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా ఈ పాఠశాలకు పంపాలి” అని తెలిపారు. ప్రధానోపా ధ్యాయులు, ఆయాలు, అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు పూలతో స్వాగతం పలికి తీపి పంచారు. చిన్నారులు పాటలు పాడి, డ్యాన్స్ చేసి అందరినీ అలరించారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు హాజరై హర్షం వ్యక్తం చేశారు.ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలతో పోతురెడ్డిపల్లి గ్రామ పిల్లల విద్యకు కొత్త శోభ వచ్చిందని గ్రామస్తులు అన్నారు.



# ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, పుస్తకాల విక్రయాలపై చర్యలు తీసుకోవాలి: డీఈఓకు వినతి

**-ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక

జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లు, పాఠ్యపుస్తకాల విక్రయాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం ప్రతి ఒక్కరి హక్కు అని, అయితే కొన్ని విద్యాసంస్థలు లాభాపేక్షతో వ్యవహరిస్తూ విద్యా రంగాన్ని వ్యాపారంగా మార్చడం ఆందోళనకరమని తెలిపారు.అలాగే పలు ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రిని పాఠశాలల్లోనే విక్రయిస్తూ తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నాయని అన్నారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలను అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్, మల్యాల ప్రవీణ్, బైకని వేణు యాదవ్, ఎండి అజ్జు, శశి, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి






**-మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్**

పాపన్నపేట, జూన్ 24:(తెలంగాణ పత్రిక)

డ్రగ్స్ బారినపడి యువత జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, ఇకనైనా యువకులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ నివారణ పై ఆయన ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులకు డ్రగ్స్ పై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల జీవితాలు నాశనం అవుతాయన్నారు. డ్రగ్స్ అనేది ఒకప్పుడు పట్టణాల్లో ఉండేదని ప్రస్తుతం పల్లెల్లోకి పాకిందని వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు కూడా కొన్ని మత్తు పదార్థాలు అలవాట్లు ఉంటాయని వాటి నుండి తమ కుటుంబ సభ్యులను దూరంగా ఉంచడంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్ నివారణలో యువత కీలకపాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకాలు కొనసాగితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన వెల్లడించారు. ఆయన వెంట మెదక్ రూరల్ సిఐ కృష్ణమూర్తి పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పాపన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థాయిని మించి మాట్లాడితే గుణపాఠం తప్పదు



నంగునూరు, జూన్ 24(తెలంగాణ పత్రిక):

నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తన స్థాయిని మించి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును అనుచితంగా మాట్లాడడం తగదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. నంగునూరులో బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, బీఆర్ఎస్ నాయకులు సనాదుల బాల పోచయ్య, ఆరెపల్లి రాజయ్య, అల్లిబిల్లి నరసింగ రావు, దేవులపల్లి కనకయ్య, ఆరెపల్లి రాములు, గణపురం సాయిలు, బడే రాజయ్య, సుండు పరశు రాములు, బీఆర్ఎస్ మండల శాఖ మాజీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, మండల రైతు బంధు మాజీ చైర్మన్ బద్దిపడగ కిష్టారెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, నాయకులు ఎడ్ల అరవింద రెడ్డి, కోల మహేందర్ గౌడ్, నిమ్మ శ్రీనివాసరెడ్డి, ఉల్లి మల్లయ్య, కోల శ్రీధర్ గౌడ్, వర్దోలు వేణు చక్రవర్తి తదితరులు మీడియాతో మాట్లాడుతూ దేవులపల్లి యాదగిరి తన భాషను మార్చుకోకపోతే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని చెప్పారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే హరీశ్ రావును దుర్భాషలాడటం మానుకోవాలని హెచ్చరించారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు పునాది ప్రాథమిక పాఠశాల



నంగునూరు, జూన్ 24(తెలంగాణ పత్రిక):

విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక విద్య అని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల సర్పంచి ఇంగే నరేశ్ అన్నారు. తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గట్లమల్యాల ప్రాథమిక పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థుల విద్యా జీవితానికి తొలి అడుగుగా భావించే అక్షరాభ్యాసం కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. చిన్నారులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గట్ల మల్యాల గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాడ వీరారెడ్డి మాట్లాడుతూ చక్కటి విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను గ్రామస్తులు ఆదరించాలని కోరారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మెరుగు వెంకటి, గడీల శ్రీకాంత్, వైఎస్ఎన్ఎల్ అన్నపూర్ణ, ఎనగందుల లావణ్య, మీస వనజ, తిప్పని వైష్ణవి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం ముగిసింది.

## నూతన ఎఫ్.ఏ.సి. ప్రిన్సిపాల్ గా ఎం. శిరీష బాధ్యతలు



ఓదెల జూన్ 24:తెలంగాణ పత్రిక

ఓదెల మోడల్ స్కూల్ నూతన ఎఫ్.ఏ.సి. ప్రిన్సిపాల్‌గా ఎం. శిరీష బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బంది ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఆమె నాయకత్వంలో పాఠశాల విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సు, విద్యా లక్ష్యాల సాధన కోసం తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని ఉపాధ్యాయులు, సిబ్బంది తెలిపారు. నూతన ఎఫ్.ఏ.సి. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. శిరీష కి తెలంగాణ మోడల్ స్కూల్, కుటుంబ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సమగ్ర వికాసం

నంగునూరు, జూన్ 24(తెలంగాణ పత్రిక):



చిన్నారుల సమగ్ర వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు దోహదం చేస్తాయని గట్లమల్యాల సర్పంచి ఇంగే నరేశ్ చెప్పారు. రిలయన్స్, క్రై స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాలలో మన ఊరు మన- అంగన్వాడీ కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కళాజాత ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, బాలల ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్యపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటలు, నాటికల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చిన్నారుల సంరక్షణపై చక్కటి సందేశాలు అందించారు. సర్పంచ్ ఇంగే నరేష్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిప్పని శ్రీనివాస్, వార్డు సభ్యులు లోకటి సతీశ్, నాయకులు, జయ రాములు, ఐసీడిఎస్ సూపర్ వైజర్లు రమాదేవి, రజిత, రిలయన్స్ సూపర్ వైజర్లు నవత, సరిత, సీఆర్పీ శిరీష, అంగన్వాడీ టీచర్లు నిర్మల, రమ, పూజిత, మహిళా సంఘాల నాయకులు, అంగన్వాడీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-బీజేపీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి



నంగునూరు జూన్ 24(తెలంగాణ పత్రిక):

వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ అండతో కృషి చేస్తానని బీజేపీ కిసాన్ మోర్చా సిద్ధిపేట జిల్లా నూతన అధ్యక్షుడు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా కిసాన్ మోర్చా నూతన అధ్యక్షునిగా నియమితులైన రజనీకర్ రెడ్డిని నంగునూరు మండల బీజేపీ కార్యవర్గం ఘనంగా సన్మానించింది. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్రావిురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, తుపాకుల నరేశ్, లవ కుమార్ రెడ్డి, కత్తుల పరమేశ్వర్ రెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, కృష్ణ ప్రసాద్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా నంగునూరుకు చెందిన వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డిని నియమించడం పట్ల బీజేపీ అధిష్టానానికి, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

– నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి



నంగునూరు, జూన్ 24(తెలంగాణ పత్రిక):

మండలంలో అన్ని గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా ముగిశాయని సిద్దిపేట జిల్లా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. యాదగిరి విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 6190 మంది రైతుల వద్ద 2,74,453 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. గత రబీ సీజన్ లో 1,94,161 క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేసినట్లు చెప్పారు. 2,74,453 క్వింటాళ్ల వడ్లు సేకరించి పోయిన సారి కంటే 80,292 క్వింటాళ్ల వడ్లు ఎక్కువ సేకరించామని పేర్కొన్నారు. ఈ కొనుగోళ్లలో తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఆర్ఐ లింగం యాదవ్, ఏపీఎం శ్రీనివాస్, పీఏసీఎస్ కార్యదర్శులు రాజిరెడ్డి, రాజేందర్, ఐకేపీ సిబ్బంది, మార్కెట్ కమిటీ సిబ్బంది, హమాలీ కార్మికుల సహకారంతో కొనుగోలు విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు వడ్లను కొనుగోలు చేసి తక్షణమే రైతులకు డబ్బులు చెల్లించిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.

# 'బాస్ స్కామ్'తో జాగ్రత్త...
# తెలంగాణ సైబర్ బ్యూరో హెచ్చరిక

రాష్ట్రంలో 'బాస్ స్కామ్' లేదా 'సీఈవో ఇంపర్సొనేషన్ ఫ్రాడ్' పేరుతో సరికొత్త సైబర్ మోసాలు పెరుగుతున్నాయని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) హెచ్చరికలు జారీ చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, వ్యాపార యజమానులు, పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ మేరకు టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ జారీ చేసిన సూచనల ప్రకారం, సైబర్ నేరగాళ్లు ఉన్నతాధికారులు, వ్యాపార యజమానులను లక్ష్యంగా చేసుకుని ఈ మోసాలకు పాల్పడుతున్నారని శిఖా గోయల్ తెలిపారు. అత్యవసర పనుల పేరుతో ఈమెయిల్, వాట్సాప్ ద్వారా మాల్‌వేర్ ఉన్న ఫైల్స్ పంపిస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా కేవలం 20 రోజుల వ్యవధిలోనే ఇలాంటి మోసాలకు సంబంధించి 300కు పైగా ఫిర్యాదులు నమోదయ్యాయని, ఇది పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందని ఆమె పేర్కొన్నారు. మోసగాళ్లు ఫైల్స్‌ను అత్యవసర డాక్యుమెంట్లుగా పంపిస్తారని, వాటిని ఓపెన్ చేయగానే బాధితుల ఫోన్ లేదా కంప్యూటర్‌లో మాల్‌వేర్ ఇన్‌స్టాల్ అవుతుందని ఆమె వివరించారు. దీని ద్వారా వాట్సాప్ వెబ్ సెషన్‌లు, ఇతర సమాచారాన్ని దొంగిలించి, బాధితుల పైఅధికారిలా నటిస్తూ ఉద్యోగులకు, ఆర్థిక వ్యవహారాలు చూసే సిబ్బందికి సందేశాలు పంపుతారు. అత్యవసరంగా డబ్బు బదిలీ చేయాలని లేదా రహస్య సమాచారం ఇవ్వాలని ఒత్తిడి చేస్తారు. అనుమానాస్పద ఫైల్స్, 'అత్యవసరంగా స్పందించాలి' వంటి సందేశాలను నమ్మవద్దని అధికారులు సూచిస్తున్నారు. డబ్బుకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే, నేరుగా ఫోన్ చేసి నిర్ధారించుకోవాలి. ఒకవేళ 'బాస్ స్కామ్' అని అనుమానం వస్తే, ఆ సందేశానికి స్పందించకుండా, అటాచ్‌మెంట్‌ను తెరవకుండా వెంటనే ఐటీ విభాగానికి సమాచారం ఇచ్చి, ఆధారాలతో ఫిర్యాదు చేయాలని శిఖా గోయల్ కోరారు.

## 140 కోట్ల బ్యారెళ్ల నిల్వలున్నా తప్పని తిప్పలు.. చైనా ఇంధన భద్రతకు హెచ్చరికగా హార్ముజ్ సంక్షోభం!



అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం.. ప్రపంచంలోనే అత్యధికంగా ముడి చమురును దిగుమతి చేసుకునే చైనాకు పెద్ద ఊరటనిచ్చింది. ఈ ఒప్పందంలో భాగంగా హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, తదుపరి చర్చల కోసం 60 రోజుల గడువు ఇవ్వడం వల్ల చైనాకు ఇంధన సరఫరా ఇబ్బందులు తాత్కాలికంగా తొలిగాయి. అయినప్పటికీ, ఈ అంతర్జాతీయ వివాదం వల్ల చైనా ఆర్థిక వ్యవస్థ భారీ ముప్పును ఎదుర్కుంటోందని, ఈ యుద్ధం కారణంగా డ్రాగన్ కంట్రీ ఆర్థికంగా నష్టపోయిన దేశాల జాబితాలోకి జారుకుంటోందని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. యుద్ధం కారణంగా హార్ముజ్ జలసంధి మూసివేత వల్ల చమురు, ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) రవాణా పూర్తిగా స్తంభించింది. చైనా వార్షిక ముడి చమురు దిగుమతుల్లో, ఇంధన సరఫరాలో దాదాపు సగం వాటా ఈ ఇరుకైన జలమార్గం గుండానే సాగుతుంది. చైనా తన వ్యూహాత్మక నిల్వలను ఉపయోగించి స్వల్పకాలిక నష్టాలను తగ్గించుకున్నప్పటికీ, ఉత్పాదక రంగంపై ఆధారపడే ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ ఉద్రిక్తతలు పెద్ద సవాలుగా మారాయి. చైనా తన ముడి చమురులో దాదాపు 50 శాతాన్ని హార్ముజ్ జలసంధి ద్వారానే దిగుమతి చేసుకుంటుంది. దీని మూసివేత వల్ల చైనాలోని రవాణా, పెట్రోకెమికల్స్, మ్యాను ఫ్యాక్చరింగ్, ఎగుమతి రంగాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఇంధన ధరల పెరుగుదల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో చైనా వస్తువులకు డిమాండ్ తగ్గింది. ఇప్పటికే దేశీయంగా వినియోగదారుల నమ్మకం తగ్గడం, రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యలు ఎదుర్కొంటున్న చైనాకు ఈ అంతర్జాతీయ ఉద్రిక్తతలు అదనపు భారంగా మారాయి.అయితే, ఈ సంక్షోభాన్ని చైనా కొంతవరకు తట్టుకోగలిగింది. చైనా వద్ద దాదాపు 1.2 నుండి 1.4 బిలియన్ బ్యారెళ్ల వ్యూహాత్మక చమురు నిల్వలు ఉన్నాయి. ఇవి ఆ దేశానికి నాలుగు నెలల పాటు సరిపోతాయి. వీటితో పాటు రష్యా నుండి చమురు దిగుమతులను పెంచడం, దేశీయ బొగ్గు నిల్వలు, పునరుత్పాదక ఇంధనంపై ఆధారపడటం వల్ల చైనా తక్షణ ప్రమాదం నుండి బయటపడింది.

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట... ఒకేసారి ఐదు కేసుల కొట్టివేత

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2019 హుజూర్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచార సమయంలో ఆయనపై నమోదైన ఐదు కేసులను తెలంగాణ ఉన్నత న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. ఈ కేసుల నుంచి తనను విముక్తుడిని చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి దాఖలు చేసిన ఐదు వేర్వేరు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తుది తీర్పును వెలువరించింది.2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. అప్పటి మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి తరఫున చురుకుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో, రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించడం వంటి ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులను కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం, జూన్ 18న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా బుధవారం తీర్పును ప్రకటిస్తూ, ఐదు కేసులను కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. హైకోర్టు తాజా తీర్పుతో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులకు చట్టపరంగా ముగింపు పలికినట్లయింది.

## అప్పుల బాధతో లారీ వ్యాపారి ఆత్మహత్య..
## బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 24, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొదురుపాక గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. లారీ వ్యాపారం నిర్వహిస్తున్న రాకం నరేష్ (32) అనే వ్యక్తి తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

పోలీసుల వివరాల ప్రకారం.. నరేష్ లారీ వ్యాపారం నిర్వహిస్తూ వ్యాపార నష్టాల కారణంగా అప్పుల పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధను తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురై బుధవారం తన ఇంటి బెడ్‌రూమ్‌లో ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి తండ్రి రాకం రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ ఎన్. రమాకాంత్ తెలిపారు.

## సత్తుపల్లిలో కేటీఆర్‌ను కలిసిన మెచ్చా నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట జూన్24



సత్తుపల్లి మాజీ శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన నిర్వహించిన ఎస్ఐఆర్ శిక్షణా కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నిన్న అశ్వారావుపేటలో నిర్వహించిన కార్యక్రమం విజయవంతం కావడంపై కేటీఆర్ మెచ్చా నాగేశ్వరరావును అభినందించారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని పలు సూచనలు చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143